తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు


KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 24 | బుధవారం జనవరి 8 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఈ పండక్కి రెండు సిక్సర్లు కొట్టనున్నాం : దిల్‌రాజు

8 లో..

ఇదండీ..కబురు..




# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు




- బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటీఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

కబురు,హైదరాబాద్ జనవరి 7:
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు.

2లో..

# ప్రియాంక గాంధీపై వ్యాఖ్యలు చేస్తే..

## భాజపా ఎందుకు ఖండించలేదు?



కబురు,ఖమ్మం జనవరి 7:
కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై దిల్లీకి చెందిన భాజపా నేత రమేశ్ బిదూరీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల పట్ల గౌరవ మర్యాదలున్న అందరూ ప్రియాంక గాంధీపై చేసిన వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ వ్యవహారంలో భాజపా అగ్రనాయకత్వం క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ మేరకు ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు."క్షణికావేశంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు భాజపా కార్యాలయంపై దాడి చేశారని తెలుసుకున్నాను. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో మాట్లాడాను. విషయం తెలియగానే సీఎం, పీసీసీ అధ్యక్షుడు కూడా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా చాలా స్పష్టంగా చెప్పారు. మనది గాంధేయ వాదం.. దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదన్నారు. ఇదే కాదు.. ఏ రకమైన దాడులనూ కాంగ్రెస్ ప్రోత్సహించదు. తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతోంది. ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం మా బాధ్యత.లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరైనా ఒక్కటే. ఏ పార్టీ అయినా సరే.. ఎక్కడైనా అన్యాయం జరుగుతుందనిపిస్తే ప్రజల్లోకి వెళ్లాలి.. అభిప్రాయాలు వ్యక్త పరచాలి. ఇలాంటి దాడులకు మాత్రం దిగొద్దు. అసలు విషయం తెలుసుకోకుండా భాజపా నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్లమెంట్ సభ్యురాలు, ఒక మహిళపై భాజపా నేత ఇష్టానుసారం మాట్లాడితే.. భాజపా అగ్రనాయకత్వం ఏం చేస్తోంది? తప్పు ఎవరు చేసినా తప్పే.. ఇంత వరకు ఎందుకు ఖండించలేదు?అసభ్యంగా మాట్లాడిన భాజపా నేతను ఇప్పటికే పార్టీ నుంచి సస్పెండ్ చేయాల్సింది" అని వ్యాఖ్యానించారు.



మిగతాది 2లో

## ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు అధికారులు పనిచేయాలి

కబురు,హైదరాబాద్ జనవరి 7:
అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతిపై సచివాయలంలో మంత్రి సమీక్ష నిర్వహించారు.

## సాగర్ డ్యామ్‌పై గుంటల పూడ్చివేతకు రంగం సిద్ధం..



- సమీక్షలో మంత్రి ఉత్తమ్

కబురు,హైదరాబాద్ జనవరి 7:
నాగార్జున సాగర్ డ్యామ్ మీద పడిన గుంటలను పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకంపై జలసౌధ లో సమీక్ష నిర్వహించిన ఆయన.. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

మిగతాది 2లో

## రాసి పెట్టుకోండి.. ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం



2 లో

కబురు,హైదరాబాద్ జనవరి 7:
ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ పిటిషన్‌పై మంగళవారం ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది.

## కేటీఆర్ పై తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు - మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



కబురు,హైదరాబాద్ జనవరి 7:
కేటీఆర్ అహర్నిశలు తెలంగాణ అభివృద్ధికి పాటు పడ్డారని, ఆయన మీద తప్పు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ నేతలతో కలిసి హైదరాబాద్ లో ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ పేరును ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కేటీఆర్ చేసిన కృషి ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎంత అబద్దపు ప్రచారం చేసినా వారి మాటలు ప్రజలు నమ్మరని తెలిపారు. కేటీఆర్ ను తప్పుడు కేసుల్లో ఇరికించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని.. కాని న్యాయస్థానం, చట్టాలపై తమకు నమ్మకం ఉందని.. సీఎం చేస్తున్న కుట్రను దాటుకొని కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకి వస్తారని తెలియ జేశారు. అక్రమ కేసులపై భయపడేది లేదని, ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. కాంగ్రెస్ హామీలన్నీ నెరవేర్చే వరకు వదలబోమని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

## నాంపల్లిలో కాంగ్రెస్, భాజపా కార్యకర్తల ఘర్షణ



కబురు,హైదరాబాద్ జనవరి 7:
నాంపల్లిలో కాంగ్రెస్ , భాజపా కార్యకర్తల మధ్య ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై దిల్లీకి చెందిన భాజపా నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నేతలు నాంపల్లిలోని భాజపా కార్యాలయం ముట్టడికి వచ్చారు. అక్కడ ఉన్న భాజపా కార్యకర్తలు ఎదురు దాడి చేశారు.ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు భాజపా కార్యాలయంపైకి రాళ్లు విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భాజపా శ్రేణులు కర్రలతో కాంగ్రెస్ కార్యకర్తల వెంటపడ్డారు. ఈ ఘటనలో ఓ భాజపా కార్యకర్త తలకు గాయమైంది. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు.భాజపా కార్యాలయంపై దాడి ఘటనపై విచారణ చేపడుతున్నట్లు ఏసీపీ విక్రమాన్ సింగ్ తెలిపారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. తమ నిబంధనలకు అనుగుణంగా బలగాలు మోహరించామని చెప్పారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే

వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# సురక్షిత డిజిటల్ ప్రపంచం కోసం!



కాలం మారుతున్నకొద్దీ, సాంకేతికతలు విస్తరిస్తున్నకొద్దీ కొత్త భయాలు పుట్టుకొస్తాయి. తమ పిల్లలు సోషల్ మీడియా వ్యామోహంవల్ల చెడిపోతున్నారని కొన్నాళ్లుగా తల్లిదండ్రుల్లో బెంగ పట్టు కుంది. అక్కడ తారసపడే విశృంఖల పోకడలు, తప్పుడు భావాలు పిల్లల మెదళ్లపై దుష్ప్రభావం కలగ జేస్తున్నాయి. వారి బాల్య, కౌమార దశలను కొల్లగొడుతున్నాయి. పిల్లలకు మాదకద్రవ్యాలు అల వాటు చేయడంలో సామాజిక మాధ్యమాల పాత్ర కాదనలేనిది. నిజానికి సోషల్ మీడియా దుర్వ్యసనంగా మారిన వైనమూ, దాని పర్యవసానాలూ చెదురుమదురుగా కనిపిస్తూనే ఉన్నాయి. కొత్త సాంకేతికతలు అందుబాటులోకి వచ్చినప్పుడు కొత్త తలనొప్పులు సహజమే. ఈ నేపథ్యంలో 18 ఏళ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరవటానికి తల్లిదండ్రుల అనుమతి తప్పని సరి చేస్తూ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం ముసాయిదా నిబంధనలను కేంద్రం రూపొందించింది. అభ్యంతరాలు, సూచనలు వచ్చే నెల 18లోగా తెలియజేయాలని కోరింది. డేటా పరిరక్షణ కోసం, వ్యక్తిగత గోప్యత భద్రత కోసం ఒక చట్టం అవసరమన్న సంగతిని మన పాలకులు గ్రహించటంలో అలవిమాలిన జాప్యం చోటుచేసుకుంది. పౌరుల వేలిముద్రలు, బ్యాంకు ఖాతాలతో సహా సమస్త వివరాలనూ సేకరించే ఆధార్ వ్యవస్థ తీసుకొచ్చిన ఏడెనిమిదేళ్ల వరకూ ఆ డేటా పరిరక్షణకు ఎలాంటి కట్టుదిట్టాలు అవసరమన్నది ఎవరికీ తట్టలేదు. 2017లో జస్టిస్ పుట్టస్వామి పిటిషన్‌పై ఇచ్చిన తీర్పు సందర్భంగా సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను తొలిసారి ప్రాథమిక హక్కుగా గుర్తించింది. మరో ఆరేళ్ల తర్వాత 2023 ఆగస్టులో డీపీడీపీ చట్టం వచ్చింది. దాని అమలుకు సంబంధించిన నిబంధనల రూపకల్పనకు మళ్లీ ఇన్ని నెలలు పట్టింది. సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం గురించి ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతున్న వర్త మానంలో ఈ అంశంపై ఇప్పటికైనా ముసాయిదా నిబంధనలు రావటం హర్షించదగ్గది. ప్రస్తుతం ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని వాతావరణంలో ప్రపంచం మనుగడ సాగిస్తోంది. గోడలకు చెవులుంటాయన్నది పాత సామెత. స్మార్ట్ ఫోన్లకు చెవులే కాదు... కళ్లు కూడా ఉంటున్నాయి. మనం పక్కవారితో సాగించే పిచ్చాపాటీని సైతం వినే సదుపాయం ఆ ఫోన్లలో ఉంటున్నదని, మన ఇష్టాయిష్టాలు తెలుసుకోవటం, వాటి ఆధారంగా డేటా రూపొంది క్షణాల్లో ఎవరెవరికో చేరిపోవటం రివాజైందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఫోన్‌లు వినియోగించనప్పుడు సైతం వాటి కెమెరాలు కళ్లు తెరిచే సాంకేతికత ఉన్నదంటున్నారు. ఇలాంటి ఫోన్‌లు తెలిసీతెలియని వయసులో ఉన్న పిల్లలకు ఎంత చేటు తీసుకురాగలవో ఊహించటానికి కూడా భయం వేస్తుంది. అందువల్లే ఎప్పుడెప్పుడు తగిన నిబంధనలు వస్తాయా అని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. తమ డేటా, బ్యాంకు ఖాతాల సమాచారం బయటకెలా పోతున్నదో తెలియక పెద్దలు కంగారు పడుతుంటే సామాజిక మాధ్యమాల్లో దుండగుల బారినపడి పిల్లలు తల్లడిల్లు తున్నారు. వినియోగదారుల డేటా సేకరణలో పారదర్శకతనూ, ఎందుకోసం సేకరిస్తున్నారో వెల్ల డించటాన్నీ నిబంధనలు తప్పనిసరి చేస్తున్నాయి. ఒకవేళ సంస్థల అజాగ్రత్త వల్ల లేదా ఉద్దేశపూర్వక చర్యవల్ల డేటా లీకైతే ఫిర్యాదు చేయటానికి కూడా ఏర్పాట్లున్నాయి. అలాగే సంస్థల్లో డేటా సేకర ణకు అనుసరిస్తున్న విధానాలను సవాలు చేయటానికి, వివరణ కోరటానికి అవకాశం ఉంది. నిబంధనల అమలును పర్యవేక్షించటానికి ప్రభుత్వం డేటా పరిరక్షణ బోర్డు (డీపీబీ) ఏర్పాటు చేస్తుంది. ఇదిగాక ప్రతి సంస్థా తమ ఖాతాదార్ల గోప్యత దెబ్బతినకుండా చూసేందుకు, వినియోగదారుల నుంచి అవసరమైన అనుమతులు పొందేందుకు డేటా పరిరక్షణ ప్రత్యేక అధికారిని నియమించు కోవటం, నిఘా పెట్టడం తప్పనిసరవుతుంది. డేటా లీక్‌ను అరికట్టడంలో విఫలమయ్యే సంస్థకు రూ. 250 కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. మొత్తంగా మనం పౌరుల డేటా పరిరక్షణలో వెనకబడినట్టే, సామాజిక మాధ్యమాల దుష్ప్ర భావాల నుంచి పిల్లల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్న విషయంలోనూ వెనకబడ్డాం. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో 137 దేశాలు చాన్నాళ్ల క్రితమే డేటా పరిరక్షణ చట్టాలు తెచ్చాయి. అమెరికాలో పదమూడేళ్లలోపు పిల్లలు ఆన్‌లైన్ వీక్షణపై కఠిన నిబంధనలున్నాయి. యూరప్‌లో పదహారేళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతి అవసరం. ఆస్ట్రేలియా సామాజిక మాధ్యమాల్లో పదహారేళ్లలోపు పిల్లల ప్రవేశంపై ఇటీవలే పూర్తి నిషేధం విధించింది. మన దేశంలో లేదుగానీ... టిక్‌టాక్ వల్ల విదేశాల్లో ఎన్నో సమస్యలొస్తున్నాయి. టీనేజ్ పిల్లల్లో 58 శాతంమంది దాన్ని చూస్తు న్నారని ఒక సర్వే చెబుతోంది. పసిహృదయాలకు ఉండాల్సిన అమాయకత్వం మాయమై అవాంఛ నీయ పోకడలు ప్రవేశించి వారిలో విషబీజాలు నాటుతున్నాయి. తప్పుడు భావాలూ, అభిప్రా యాలూ వ్యాపిస్తున్నాయి. పిల్లల సంగతలావుంచి... పెద్దలే వాటి మాయలో పడి తప్పుడు నిర్ణ యాలు తీసుకుంటున్నారు. ఆర్థికంగా కలిగే నష్టం నేరుగా కనబడుతుంది. కానీ మానసికంగా అది కలగజేసే ప్రభావం లెక్కకు అందనిది. ఇప్పుడు ఏఐ సైతం వచ్చి ప్రమాద తీవ్రతను పెంచింది. పిల్లల ముచ్చట కాదనకూడదని కార్లు, టూ వీలర్లు అందించి కొందరు తల్లిదండ్రులు పరోక్షంగా వారి చావుకు కారణమవుతున్నారు. ప్రజలకు ముప్పు కలిగిస్తున్నారు. అందువల్ల సామాజిక మాధ్య మాల్లో పొంచి వుండే ప్రమాదాలపై ముందు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలి. పిల్లల సంరక్షణకు ఇది తప్పనిసరి.

# సాగర్ డ్యామ్‌పై గుంటల పూడ్చివేతకు రంగం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ.. సాగర్ గ్యామ్ పై గుంటలు పూడ్చివేతకు ఐఐటీ రూర్కీ ఆధ్వర్యంలో అధ్యయనం జరపాలని అధికారులను ఆదేశించారు. అలాగే నెల్లికల్లు ఎత్తిపోతల పథకం ఫేజ్-1 పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు పనులు ముమ్మరం చేయాలన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికీ నీళ్లు అందించే విదంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటిని అందించే నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రూ.664.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే 24,624 ఎకరాల ఆయకట్టును సేద్యంలోకి వస్తుందన్నారు.

ఖరీఫ్ సీజన్ నాటికి మొదటి దశ పూర్తి అయితే 7,600 ఎకరాలకు నీరందించవచ్చని తెలిపారు. అంతే గాక హైలెవల్, లోలెవల్ కెనాల్ ల మధ్యలో చేపట్టిన లింక్ కెనాల్ పనులను వేగిరపరచాలన్నారు. 15 కిలోమీటర్ల పరిధిలో 62.26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ కాలువ నిర్మాణం కోసం కావలసిన 65.02 ఎకరాలకు గాను ఇప్పటికే 43.31 ఎకరాల భూమిని సేకరించారని, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. చివరి భూములకు నీరు అందేలా ఏయంఆర్ , ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ ల పరిధిలోని 90.43 కిలోమీటర్ల మేర కాలువలను 42.26 కోట్ల వ్యయంతో 60 మిల్లీమీటర్ల మేర కాంక్రీట్ లైనింగ్ తో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక సాగర్ ఆయకట్టు పరిధిలోని 39 ఐడీసీ ఎత్తిపోతల పథకాలలో ఎక్కువ భాగం పనిచేయడం లేదని, పనిచేయని వాటిని గుర్తించి మరమ్మతులకు అయ్యే వ్యయం తాలూకు అంచనాలు రూపొందించిన సత్వరమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అనుమల చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# రాసి పెట్టుకోండి.. ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం

మొదటిపేజీ తరువాయి

హైకోర్టు తీర్పు నేపథ్యంలో కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు ఇచ్చింది. జనవరి 16న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. తాజా పరిణామాల నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "నా మాటలు రాసి పెట్టుకోండి. ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం. ఈ అబద్ధాలు నన్ను దెబ్బ తీయలేవు. ఆ ఆరోపణలు నన్ను తగ్గించలేవు. కుట్రలతో నా నోరు మూయించలేరు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయి. నేను న్యాయవ్యవస్థను గౌరవిస్తాను. న్యాయం గెలుస్తుందనేది నా అచెంచల విశ్వాసం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది. నా పోరాటానికి ఈ ప్రపంచమే సాక్షిగా నిలుస్తుంది" అని అన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు అధికారులు పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందనరావు, డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ ఏడాది రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వివిధ అంశాలపై మంత్రి చర్చించారు. రైతులు, ప్రజాప్రతినిధులు, మంత్రుల నుంచి వచ్చే విజ్ఞప్తులను సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పరిష్కారంలో జాప్యంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సన్న, చిన్న కారు రైతులకు ప్రయోజనాలు అందేలా వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మ సేద్య పరికరాలకు మరింతగా ప్రోత్సాహం అందించాలన్నారు. ట్రేడర్లు రైతుల వద్దకు వెళ్లి విక్రయించేలా రాష్ట్రంలో 3 ఆధునిక మార్కెట్లు అధునాతన హంగులతో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి సూచించారు. సంచార భూసార పరీక్ష కేంద్రాలను ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్సిటీల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాల వృద్ధి, కొత్త భవనాల నిర్మాణాలకు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రైతు వేదికల నిర్వహణ ఖర్చుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

హైదరాబాద్, జనవరి 7

మాదాపూర్‌లోని గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. మంగళవారం ఉదయం నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గ్రీన్‌కో అనుబంధ సంస్థ ఏస్ నెక్ట్స్ జెన్ కంపెనీ కార్యాలయాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్ట్స్ జెన్ కార్యాలయాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

**– 16న విచారణకు రావాలని ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 7**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారంహాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది కోర్టు. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# దేశానికి రాష్ట్రానికి శ్రీరామరక్ష కాంగ్రెస్ పార్టీ... మంత్రి జూపల్లి

– రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి బిఆర్ఎస్ ప్రభుత్వం చిప్ప చేతికిచ్చింది... మంత్రి

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 7

దేశం కోసం ప్రాణాలను తెచ్చిన గాంధీ కుటుంబం, అమరవీరుల త్యాగాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశానికి రాష్ట్రానికి శ్రీరామరక్షగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో నలభై లక్షలతో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు 52 కోట్లతో అమృత్ జల్ పథకానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలే సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని, నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గనికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్లను అందజేయనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గమే తన కుటుంబామని పట్టణ అభివృద్ధి రోజురోజుకు పెరుగుతుందని, తాగునీటి కొరత తీర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద 52 కోట్లతో






శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నేను శాశ్వతం కాదని తాను చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత ప్రభుత్వానిదే... మంత్రి



64 ఏళ్లలో 15 మంది ముఖ్యమంత్రుల పదవీకాలంలో 65 వేల కోట్ల అప్పులు చేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి చిప్ప చేతికి ఇచ్చారన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంవత్సర కాలంలో రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. సంవత్సరకాలంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడంతోపాటు, గృహ విద్యుత్ జీరో బిల్లులను అందజేస్తుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వైద్యసాయం చేస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు మేలుకోరే పనులు చేస్తూ ప్రజల మననలు పొందుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో ప్రగతి భవన్, సచివాలయం, వెళ్లాలంటే మంత్రులకు అనుమతి ఉండేది కాదని, ప్రజా పాలన ప్రభుత్వంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు సామాన్యులకు కలిగించమన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు



ఇందిరమ్మఇండ్లను అందజేయన్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై లేని పోనీ ఆరోపణలు చేస్తూ అబద్దాలను విష ప్రచారంగా గోబల్స్ ప్రచారం చేస్తున్నారని సొంత పత్రికలు పెట్టుకొని ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు పరిస్థితుల్లో లేరన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లిని పలువురు శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ఎంపీ సురేష్ శెట్కార్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు,ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, నార్ల రత్నకుమార్, నార్ల సురేష్ గుప్తా,జిల్లా మైనార్టీ శాఖ అధ్యక్షులు ఖలెక్, మార్కెట్ కమిటీ చైర్మన్లు సురేష్ బాబా, తోట హనుమంతు, దుర్గం శ్యామల, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బోధన్ లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు...



కబురు న్యూస్,బోధన్ జనవరి 07..

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల సిఎస్ఐ చర్చిలో మంగళవారం అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు



అతీతంగా తమ పండుగలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం కొరకు స్థలం సేకరించాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. పట్టణంలో ఉన్న నిజాం చక్కర కర్మాగారాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిని నాయకునిగా ఎన్నుకోవాలని కోరారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని భూమి లేని నిరుపేదలకు 12,000 రూపాయలు అందిస్తామన్నారు. రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, అంతయ్య చౌదరి, జ్యోతి రాజ్, ఏడ్వార్డ్, పుష్పారాజ్, విన్సెంట్, ఆయా మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ మంత్రి జూపల్లిని సత్కరించిన యూనియన్ నాయకులు



కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 7

బాన్సువాడ పట్టణంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మంగళవారం ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, మారుతి, చంద్రమోహన్, దేవా, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆరబెట్టిన పసుపునే మార్కెట్ కు తీసుకురావాలి

– పసుపు రైతుల అవగాహన ప్రచారయాత్ర ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే...
– నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి...

కబురు న్యూస్,నిజామాబాద్ జనవరి 7 :

పసుపు రైతులు మార్కెట్ యార్డ్ కి ఆరబెట్టిన పసుపును మాత్రమే తీసుకు వచ్చి సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు.పసుపుని పూర్తిగా ఎండ బెట్టిన తర్వాతనే మార్కెట్ యార్డ్ కు తీసుకోవచ్చేలా పసుపు రైతులకు అవగా హన కల్పించేందుకు నిర్వహించే ప్రచార యాత్రను ప్రారంభించారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన పసు పు రైతులకు అవగాహన ప్రచార యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచార యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మె ల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ,పసుపు రైతులకు అవగాహన కల్పించేందుకు ఆదిలాబాద్, నిజా



మాబాద్, కరీంనగర్ జిల్లాలో రైతులకు అవగాహన కల్పిం చేందుకు ఈ ప్రచార యాత్ర వాహనాలు బయలుదేరయన్నారు.పచ్చి పసుపు మార్కెట్ యార్డ్ కు తీసుకు రావడం వల్ల సరియైన మద్దతు రాక రైతు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. పూర్తిస్థాయిలో సుమారు 15 రోజులు ఆరబెట్టిన తర్వాత పసుపుని మార్కెట్ యార్డ్ కు తీసుకు రావడంతో రైతులు అధిక లాభం పొందే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి గత పాలకుల హ యాంలో పూర్తిస్థాయిలో పాలకవర్గం లేక పూర్తికా నిర్వీర్యమైందని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హ యాంలో పూర్తి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి చైర్మన్ ముప్పాగంగారెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ బాదావత్ తారచంద్ నాయక్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్,మల్లేష్,మాస్టర్ శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు శేఖర్ గౌడ్,మునిపల్లి సాయి రెడ్డి,నర్సగౌడ్,కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపరింటెండెంట్ లాబాను,సిబ్బంది శంకర్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి.. సబ్ కలెక్టర్

కబురు న్యూస్ బాన్సువాడ,జనవరి 7



రెవిన్యూ ఉద్యోగులు విధి నిర్వహణలో మరింత బాధ్యతగా వహించి రెవిన్యూ శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వీఆర్ఏ నుండి పదోన్నతులు పొందిన జూనియర్, రికార్డ్అసిస్టెంట్, అటెండర్ స్థాయి అధికారుల వరకు ప్రభుత్వం నుండి సర్కులర్ ఉత్తర్వులు జారీ చేసినందుకు జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఉప తహసిల్దార్ గంగ ప్రసాద్, రవికుమార్, రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహానాలు నడిపిన ఐదుగురికి రెండు రోజుల జైలు

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్, జనవరి 07 :

నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలను నడిపిన ఐదుగురికి రెండు రోజుల జైలు,ఒకరికి ఒక రోజు జైలు శిక్ష పడిందని నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట రెడ్డి తెలిపారు. శివ తాండాకు చెందిన కేతావత్ సంతోష్,ముల్లంగికి చెందిన షేక్ జీయా వుద్దిన్, మద్దేపల్లికి చెందిన విశ్వనాథ్ శివరాం, పోతంగల్ కు చెందిన తోకల సంజీవ్,బోదన్ కు చెందిన బంటు శ్రీనివాస్ లు మోతాదుకు మించి మద్య సేవించి వాహానాలు నడుపడంతో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహన్ బేగం రెండు రోజుల చొప్పున, మెంట్రాజ్ పల్లికి చెందిన ఇసపల్లి అబ్బయ్యకు ఒక రోజు జైలు శిక్ష విధిస్తు తీర్పు వెలువరించగా వారందరని నిజామాబాద్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎసిపి తెలిపారు.



## సిఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ జనవరి 07 కబురు న్యూస్,

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కును గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జఖీయొద్దీన్, ఎంపీపీ పాండుగౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు నూనె కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు కాజా విరాసత్ అలీ, కౌన్సిలర్లు మరికంటి కనకయ్య బొగ్గుల చందు, మామిడి శ్రీధర్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కో ఆప్షన్ ఉమర్, సీనియర్ నాయకులు నర్సింగరావు ఆకుల దేవేందర్ క కటిక శీను, భూపాల్ రెడ్డి పొన్నాల కుమార్ మద్ది నరేందర్ కనకరాజు ఆంజనేయులు మల్లేశం టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులున్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె తాత్కాలిక విరమణ

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 07 :



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత 30 రోజులుగా చేపడుతున్నటువంటి సమ్మె ను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సమరసిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ కు సమ్మె విరమణ పత్రం అందజేసి విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజు మాట్లాడుతూ,ఆర్థిక అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందున మరియు ఆర్థికపరమైన అంశాలపై త్రిసభ్య కమిషన్ కు సిఫార్సు చేసినట్లు సోమవారం ప్రజాభవన్లో జరిగిన చర్చల్లో డిప్యూటీ సిఎం ముఖ్యమంత్రి మరియు దాని లిక్క సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ప్రొఫెసర్ కోదండరాం మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి ఆధ్వర్యంలో గల ప్రతినిధి బృందం చర్చల్లో పాల్గొన్నట్లు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన మరియు ప్రభుత్వం పైన సంపూర్ణ విశ్వాసంతో ఉన్నామని సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మరియు కోశాధికారి ప్రసాద్ నాయకులు నగేష్ గౌడ్ అంబదాస్ రావు రాజమణి జాన్ సత్యపాల్ లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు...

కబురు న్యూస్,బోధన్ జనవరి 07..



బోధన్ పట్టణంలోని గంజ్ లో గల ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మార్కెట్లోని గోదాం నుండి బియ్యం తరలిస్తున్న లారీలను అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు కార్మిక సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చినందుకు ప్రజలకు రుణపడి ఉంటా... ఎంపీ సురేష్ షట్కర్

కబురు న్యూస్, బాన్సువాడ జనవరి 7



జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బాన్సువాడ నియోజకవర్గం నుండి మెజార్టీ ఇచ్చి ఎంపీగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటానని ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎంపి ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి కొరత తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా 52 కోట్ల నిధులతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరును అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి,తోట లక్ష్మీకాంతరావు, జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు నార్ల రత్నకుమార్, నార్లరవీందర్, నార్ల సురేష్ గుప్తా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, శ్రీనివాస్ గౌడ్, అజీమ్, ఎజాస్, సాహెబ్, రహీస్, హకీమ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించండి

### రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీ...

కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్,జనవరి 07 :





కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ సూచించారు.మంగళవారం డిచ్పల్లిలోని కేఎన్ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంటరీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.నఫ్రత్ చోడో..నిజామాబాద్ జోడో నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ముందుకెళ్లాలని సూచించారు.వేదిక మీద ఉన్నా.. కింద ఉన్నా.. మనమంతా ఒక్కటేనని కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు.బీజేపీ,బీఆర్ఎస్ మనకు శత్రువులని,మనలో మనం కాదన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు.కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయన్నారు.మేం మంత్రి పదవుల్లో ఉండడానికి కారణం కార్యకర్తల కృషేనన్నారు.

### అర్హత ఉన్న రైతులకే రైతు భరోసా

**– పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్...**

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన రైతులకే రైతు భరోసా ఇస్తామని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందని,కానీ.. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోతున్నామన్నారు.మంత్రులతో మాట్లాడి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఒకప్పుడు కవిత ఆస్తులు,ప్రస్తుత ఆస్తుల లెక్క చెప్పాలని సవాల్ విసిరారు కేటీఆర్ పై చట్టప్రకారమే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.కేవలం 39 సీట్లు రావడంతో కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.బీజేపీ మతం పేరుతోనే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.ఏడాది కాలంలో కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో మంత్రులు సంజయ్,కిషన్రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అభివృద్ధిపై కేసీఆర్,కేటీఆర్ తో చర్చకు సిద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ,ఏఐసీసీ కార్యదర్శి వేణుగోపాల్,ఎమ్మెల్సీ జీవన్రెడ్డి,ఎమ్మెల్యేలు సుదర్శన్రెడ్డి,భూపతిరెడ్డి,డాక్టర్ సంజయ్ కుమార్,లక్ష్మణ్,ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రి అనిల్,అన్వేష్రెడ్డి,తాహెర్ బిన్ హందాన్,కాంగ్రెస్ ఆర్మూర్,బాల్కొండ ఇన్చార్జులు సునీల్ రెడ్డి,వినయ్ రెడ్డి,నాయకులు నగేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

## రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.... జిల్లా రవాణా శాఖ అధికారి

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 7





వాహనదారులు రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలు భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ర్యాలీని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, వాహనదారులు తమ వాహనాల ధ్రువపత్రాలను తప్పనిసరి ఉంచుకొని ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నోడల్ అధికారి సలాం,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్,ఎంవిఐలు నాగలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, దాసరి శ్రీనివాస్, ఏజస్, మోసిన్, రవాణా శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై రాస్తారోకోలు చేపట్టి నిరసన తెలియజేసిన బారాస శ్రేణులు

### – రైతు భరోసా పేరుతో మరోసారి రైతులను వంచించే కుట్ర... వైస్ చైర్మన్

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 7







రైతు భరోసా పేరుతో రైతులను మరో మారు నమ్మించి మోసం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. మంగళవారం రైతు భరోసా సంవత్సరం డబ్బులు మేరకు నస్రుల్లాబాద్, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో బారసా శ్రేణులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడం కాకుండా రైతు భరోసా పేరుతో ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి ప్రస్తుతం 12000 ఇస్తామని మాట మార్చిన కాంగ్రెస్ నాయకులకు రైతులే తగిన బుద్ధి చెప్పాలన్నారు. రుణమాఫీ రెండు లక్షల రుణమాఫీ పూర్తికాకుండానే రుణమాఫీ మొత్తం చేశామని అబద్ధాలు ఆడుతూ రైతులను వంచిస్తున్నారన్నారు. రైతుల పక్షాన పోరాటం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, నరసింహులు గౌడ్, నవీన్, సమీర్, ఫారుక్, శివ సూరి, రమేష్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని వినతి.. దుబాస్ రాములు

కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 7



కార్మిక శాఖలో పెండింగ్లో ఉన్న ఫైళ్లను తక్షణమే పరిష్కరించి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన చెల్లింపులను వెంటనే చేపట్టాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు అన్నారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులకు రావలసిన బకాయిలను చెల్లించాలని కోరుతూ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కార్మిక శాఖ సహాయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, సాయి బాబా,గంగారం, రాములు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని సత్కరించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 7

బాన్సువాడ పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మంగళవారం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ సురేష్ షట్కర్ ను ఆయన శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తోట

కబురు న్యూస్ జుక్కల్, జనవరి 7



జుక్కల్ నియోజకవర్గం లో బస్ డిపో ఏర్పాటు చేయాలని మంగళవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో బీసీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల,బస్తీ దవాఖాన,అంగన్వాడీలపై దన్పాల్ ఆకస్మిక తనిఖీలు

- ఫోనులో జిల్లా అధికారులపై ఎమ్మెల్యే ధన్పాల్ ఆగ్రహం...






**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 07 :** నిజామాబాద్ జిల్లా కేంద్రం 34వ డివిజన్ మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్ పాఠశాలను,బస్తీ దావఖాన, అంగన్వాడీలను ఏకకాలంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త మంగళవారం రోజున ఆకాశ్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. యుపిఎస్ పాఠశాలలో ఆరు మంది ఉపాధ్యాయులు ఉండి,మౌలిక సౌకర్యాలు అన్ని ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య 40 మాత్రమే ఉందని సరైన విద్య అందించకపోవడమే దీనికి కారణం అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఏడు నెలలు పూర్తి కావొస్తున్న మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల విద్య ప్రాథమిక దశలోనే ఉందని మండిపడ్డారు.ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు గత నాలుగు రోజుల నుండి రావడం లేదని ఆమెకు బదులు వేరే టీచర్ ని పెట్టి నడిపిస్తున్నట్లు,పాఠశాలకు రాని విద్యార్థులను వచ్చినట్లు రిజిస్టర్ లో హాజరు వేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా విద్యశాఖ అధికారి(డీఈవో)తో వెంటనే ఎమ్మెల్యే ఫోనులో మాట్లాడి ఉర్దూ టీచర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వచ్చే విద్యసంవత్సరానికి మిర్చి కాంపౌండ్ పాఠశాలను మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దేల చర్యలు తీసుకుంటామని అన్నారు.ఉపాధ్యాయులు చిత్త శుద్ధితో విద్యార్థులకు విద్య బుద్దులు సకాలంలో నేర్పించి ఉన్నత విద్యార్థులుగా తీర్చి దిద్దాలని,ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివిపించే విదంగా తల్లితండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.బస్తీ దావఖానాలో సకల వసతులు ఉన్నప్పటికీ డాక్టర్ మరియు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బస్తీ ప్రజలకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.రిజిస్టర్ లో మాత్రం రోజు 70 నుండి 80 మంది వస్తున్నట్లు రికార్డు నమోదు చేస్తూ,మెయింటైన్ చేస్తున్నట్లు పరిశీలించిన ఆయన అందులో స్వయంగా ఒక ఇద్దరికీ కాల్ చేసి ఎమ్మెల్యే మాట్లాడగా వారు నిజామాబాదు వాసులం కాదు అని జవాబు ఇవ్వడంతో ఎమ్మెల్యే ధన్ పాల్ విస్మయానికి గురయ్యారు.దావఖానకు వచ్చే రోగులను కనీసం పట్టించుకోకుండా,మందులు ఇవ్వకుండా,ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండ,తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్న దావఖాన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీని ఆదేశించడం జరిగింది.అనంతరం అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి అక్కడున్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారాన్ని పరీక్షించారు. సరదాగా పిల్లలతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే డివిజన్ లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ కల్పన మల్లేష్ గుప్తా,డివిజన్ బీజేపీ నాయకులు పవన్ ముందడ,(పండు)బంటు ప్రవీణ్,తారక్ వేణు,వనిత,సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దన్పాల్



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 07 :**



భారతీయ తపాలా సంఘం నిజామాబాద్ డివిజన్ క్యాలెండర్ 2005ను మంగళవారం రోజున నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు.సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు భవిష్యత్తు కాలంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇలా కేంద్ర ప్రభుత్వానికి చెందిన పథకాలను తపాలా శాఖ ఆధ్వర్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.తపాలా శాఖ ఉద్యోగులు తపాల శాఖ ఆధ్వర్యంలో ఉన్నటువంటి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారిని చైతన్యవంతుడు చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి బి.సాయ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు డి.మధు సుధన్,రాష్ట్ర ఉప కార్యదర్శి టి.లింబాద్రి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ మరియు ఉద్యోగులు జి.ప్రవీణ్,గంగాధర్,గంగా ప్రసాద్, సాయిబాబాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి చేదు అనుభవం



**కబురు న్యూస్,నిజామాబాద్ రూరల్,జనవరి :**

డిచ్పల్లి మండల కేంద్రంలో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. డిచ్పల్లిలోని కేఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించిన ఈ సమావేశానికి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ సహా ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సభ లోపలికి వెళ్లే ముందు పార్టీ పుస్తకంలో సంతకం చేసేందుకు చూడగా తన పేరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే సభకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రావడంతో ఒకింత అసహనానికి గురయ్యారు.నాయకులు బతిమిలాడటంతో వేదికపైన కూర్చున్నారు.అయితే సమావేశం బయట ఎమ్మెల్సీ జీవన్రెడ్డి,కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అనుచరుల మధ్య వాగ్వాదం జరిగింది.

## నేడు కౌకుంట్లలో కాంగ్రెస్ సమీక్షా సమావేశం

**కబురు న్యూస్,నిజామాబాద్ జనవరి :**
బుధవారంనాడు జరగబోయ సమీక్ష సమావేశా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కౌకుంట్ల మండల్ పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కురమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, యువజన అధ్యక్షులు నరేష్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రభు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెసోల్లది ప్రజాపాలన కాదు రౌడీల పాలన



**కబురు న్యూస్, నిజామాబాద్ పట్టణ,జనవరి 07 :**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు,రౌడీల్లా వ్యవహరిస్తూ రాళ్లతో,కర్రలతో చేసిన దాడిని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. నిజామాబాదులో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచిందని,కాంగ్రెస్ పార్టీ తీరును వెంటనే మార్చుకోవాల్సిన అవసరం ఉందని,ఈ రకమైన హింసతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తూ,అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ,తమ నిరాధారమైన ఆరోపణలకు భౌతిక దాడులను జోడించడం అత్యంత దిగజారిన రాజకీయ ఎండగట్టారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై కుట్రపూరిత దాడిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీకి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ చెప్పుకునే ఇందిరమ్మ పాలన,ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు.ఇది ప్రజా పాలన కాదు రౌడీల పాలన అని ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గంభీర హెచ్చరికనీ,బీజేపీ కార్యకర్తలు శాంతికి,ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నా,మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దని ఇటువంటి చర్యలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాధరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ,గతంలోనూ ప్రధానమంత్రి పైన గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు తీవ్ర అసహనంతో తక్కువ కులంవాడు,చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారని,మౌత్ కా సౌదాగర్,హిట్లర్ వంటి ఎన్నో పదజాలం వాడారు.దీన్ని ఖండిస్తూ,బీజేపీ ఎక్కడైనా వారి పార్టీ కార్యాలయాలపైనా లేదా వారి పార్టీ కార్యకర్తలపైనా దాడులు చేసిందా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలని బీజేపీ కార్యాలయాలపై దాడులు చేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో బీజేపీకి ఉన్న ప్రేమ, ఆదరణ తగ్గదని కాంగ్రెస్ పార్టీ గ్రహించాలన్నారు.ఇలాంటి దాడులకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ,కార్పొరేటర్లు ఎర్రం సుధీర్,మాస్టర్ శంకర్,మాజీ కార్పొరేటర్ మాయావర్ సాయి రామ్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి

- మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యసాధితలతో పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- పిల్లల పట్ల ఎటువంటి అలసత్వం వహించదు మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ సిబ్బందికిసూచన
- చట్టపరమైనటువంటి సలహాలు సూచనలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డిని ఆశ్రయించవచ్చు అన్న
- బి.రమేష్, సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి




**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం మహాత్మా జ్యోతి బా పూలే ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాల జోగిపేట శాఖ,శాంతి నగర్,సంగారెడ్డి, , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ పిల్లలకు పలు చట్టలపైనా అవగాహనా కలిగి ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికిఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.మరియూ జడ్జి గారు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు.మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవ న్యాయమూర్తి బి.రమేష్, తో ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు.....

- మంత్రి శ్రీధర్ బాబు
- మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు
- 6 నెలలో పురపాలక కార్యాలయం పూర్తి చేయాలి
- 24 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కబురు న్యూస్, రామగిరి జనవరి-07.**
మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ తో కలిసి మంథని పట్టణంలో పర్యటించి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్ పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్, పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్, లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. ఈరోజు మొత్తం పట్టణంలో 24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు.6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు.

# కలుషిత ఆహారం తిని బీసీ హాస్టల్ విద్యార్థుల అస్వస్థత

- వాంతులు విరేచనాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స.
- విద్యార్థులను పరామర్శించిన బీసీసంక్షేమ యువజన సంఘం జిల్లా నాయకులు



**కబురు న్యూస్, కరీంనగర్ జనవరి 7**
కరీంనగర్ శర్మ నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో 23 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురయ్యారు. వారిని జిల్లా బీసీ సంఘం నాయకులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వివరాలు అడిగి పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసిపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో గురుకుల హాస్టల్ లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన సందర్భాలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి అన్నారు. బీసీ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మేస్చార్జిలను పెంచినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవడమే కాకుండా ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలు అవ్వడం పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఇవాళ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్నటువంటి సంఘటనలే ఉదాహరణ. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్లపై నిర్లక్ష్యంగా వహించినటువంటి బీసీ సంక్షేమ హాస్టల్లో అధికారులపై చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మూడు, నాలుగు రోజులు నిల్వ ఉన్నటువంటి కూరగాయలను వండి విద్యార్థులకు అందించడం వల్ల విద్యార్థులు అస్వస్థకు గురై హాస్టల్ లో భోజనం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది అన్నారు. నాసిరకం సరుకులు పంపిస్తున్నటువంటి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ హాస్టల్ లో, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 40శాతం పెంచిన మేస్చార్జిలను ఇప్పటికీ కొన్ని హాస్టల్లో పాటించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటిస్వరూపాశ్యాం, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరి శెట్టి రాజేష్ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి,బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది కుమార్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్



**కబురు న్యూస్, ఇల్లందకుంట జనవరి 7**
డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగినది. అందులో భాగంగా ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులుగా పెద్ది కుమార్ ని నియమించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ సూచనలు, సలహాలతో ఇల్లందకుంట మండలంలో పార్టీ నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని పెద్ది కుమార్ నీ కోరుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో:- యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది శివ, జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఇల్లందకుంట ఉపాధ్యక్షులు గైకోటి రాజు, యువజన నాయకులు కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, ఏబూషీ అజయ్,

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**కబురు న్యూస్, హుజురాబాద్ జనవరి 7**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కరీంనగర్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయబోతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్,పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,గంట కిరణ్ రెడ్డి,ఎండీ అఫ్సర్,విజేందర్,ఉమాపతి రావు.తో కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్, టైం మేనేజ్మెంట్ పై విద్యార్థులకు అవగాహన..

- బ్రైట్ లైఫ్ కో ఆర్డినేటర్ తాళ్లపల్లి కుమారస్వామి..

**కబురు న్యూస్, వీణవంక, జనవరి 7.**
వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ, బైపిసి,సీఈసీ మొదటి, ద్వితీయ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషనల, టైం మేనేజ్మెంట్ పరీక్ష సమయంలో ఒత్తిడి మీద ప్రత్యేక శిక్షణ తరగతుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమం కోసం తాళ్లపెల్లి కుమారస్వామి బ్రైట్ లైఫ్ కోఆర్డినేటర్ వీణవంక మండల్ (మాస్టర్ సోషల్ వర్క్ కాకతీయ యూనివర్సిటీ) కౌన్సిలర్, మోటివేటర్ స్పీకర్ చే ప్రత్యేక శిక్షణను నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ గురించి వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా చెడు వ్యసనాలకు, ఆకర్షణలకు గురికాకుండా భవిష్యత్తులో వారి యొక్క ప్రతిభను వారికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలు ఏ విధంగా భవిష్యత్తులో వాడుకొని ఉన్నత స్థాయిలో



ఎలా వెళ్లాలి, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పట్టుదలతో కృషితో సాధించాలని.సమాజానికి విద్య ఆవశ్యకత ఎంత ముఖ్యమో తెలియజేశారు, విద్యార్థులు మాదకద్రవ్యాలకు నివారణకు అవగాహన సైబర్ క్రైమ్ లాంటి సోషల్ సర్వీస్ లు అందరూ వారి యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులు ప్రతి యొక్క అవకాశం ఇలా ఉపయోగించుకోవాలి,విద్య పైన విలువైన సలహాలు సూచనలను చేశారు. పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడిలను గురికాకుండా ఎలా అధిగమించాలి.విద్యార్థి దశలో ఉన్న విలువైన సమయాన్ని, టైం మేనేజ్మెంట్ ఎలా ఉపయోగించుకోవాలి. మారుతున్న సమాజంలో ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువ లభిస్తున్నాయి. ప్రస్తుత సమాజంలో ఏఐ, రంగాల్లో సైన్స్ టెక్నాలజీ,ఐటి రంగం, వాణిజ్య రంగంలో,సోషల్ సైన్స్ లాంటి, అవకాశాలు ఉన్నాయని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, సిబ్బంది, రామ్మోహన్, భాస్కర్ శోభన్ బాబు, కత్తెర శాల, జైపాల్ రెడ్డి, కరుణ, శైలజ, స్వప్న, కల్పన, సుమలత, పాటు, సోషల్ వర్కర్స్ తొట్ల రాకేష్, కోరే రాకేష్, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం...

- ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ..

**కబురు న్యూస్, వీణవంక, జనవరి 7.**



వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు కోరడం జరుగుతుందని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ పరీక్ష వివరాలు తెలియజేస్తూ... 7,8,9,10 వ తర్వాత ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులకు కోరడం జరుగుతుందని, జనవరి 6 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని, ఏప్రిల్ 3వ తేదీన హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ఏప్రిల్ 13న ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు, ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహణ జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు,7,8,9,10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి... మెప్మా పిడి వేణుమాధవ్..

**కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 7**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం అవుతున్న మహిళలు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా




ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా



విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సిఎల్ ఏర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు విజయ, సరళ, అనూష, అభేద భాను, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీస్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**కబురు న్యూస్, రామగిరి జనవరి 7.**



మంగళవారం రోజు కలెక్టర్ రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి, మండల పరిషత్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఇజిఎస్ లో రోజు వారీ లేబర్ ఎంత మంది వస్తున్నారు. నర్సరీలలో సంచులు నింపడం ఎంత వరకు పూర్తి అయ్యింది, ఇందిరమ్మ ఇళ్లు సర్వే ఎంత వరకు పూర్తి చేశారని, సర్వే లో ఇంకా పూర్తి కాని వాటికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి, సూపరింటెండెంట్ ఉమేష్, ఇ సి. లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ ఎండి షరీఫ్, టి ఎ లు అఖిల, సుప్రియ , సి ఓ సత్యం మరియు ఇ-పంచాయతీ ఆపరేటర్లు నూతన మరియు వెంకటేష్ లు ఉన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు.

**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో మెదక్ ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు పర్యటించారు. స్థానిక కేతకి సమేత బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని



పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర



నాయకులు మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# తేదీ:09-01- 2025 రోజున జాతీయ యువజన వారోత్సవాల కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న యువజన మహాసభకు పెద్ద సంఖ్యలో యువజన నాయకులు హాజరు కావాలి

- జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు నిర్వహణ
- సమాజంలో మహనీయులను స్పూర్తిగా తీసుకొని సామాజిక కార్యక్రమాలు చేపట్టి యువతను చైతన్య చేసి సమాజంలో స్పూర్తిగా నిలుస్తున్న వ్యక్తులకు
- సమాజ సేవలో ముందుండే యువజన నాయకులను గుర్తించి యువజన నాయకులకు స్వామి వివేకానంద జాతీయ గౌరవ పురస్కారాన్ని అందిస్తాం
- డా.కూన వేణుగోపాలకృష్ణ (న్యాయవాది) రాష్ట్ర అధ్యక్షులు యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్రం



కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డా. కూన వేణుగోపాలకృష్ణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,2025జనవరి మాసంలో మహనీయుల స్పూర్తిగా జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు, అనంతరం ముందుగా తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ యువజన వారోత్సవాల కార్యక్రమాలను స్వామి వివేకనంద ను స్పూర్తిగా తీసుకొని సంగారెడ్డి ఐబి లో తేదీ: 09 -01- 2025 రోజున జాతీయ యువజన వారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమం దిగ్విజయం చేయాలన్నారు, అనంతరం చాలా సంవత్సరాలుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన వారోత్సవాలను పురస్కరించుకొని నిరంతరం సేవా కార్యక్రమం అందిస్తూ యువతకు స్పూర్తిగా సమాజం స్పూర్తిగా సామాజిక కార్యక్రమాలతో సమాజంలో గొప్ప స్పూర్తిని అందిస్తున్న వ్యక్తులను జాతీయ యువజన వారోత్సవాల కార్యక్రమ సందర్భంగా యువజన నాయకులను గుర్తించి ప్రతిష్టాత్మకంగా స్వామి వివేకనంద ఉత్తమ యువజన గౌరవ అవార్డు పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కమిటీ వారి చేతుల మీదుగా సన్మానించి అవార్డు పురస్కారాన్ని అందించబడుతుంది అన్నారు.ముందుగా పెద్ద సంఖ్యలో యువజన సంఘాల సమితి నాయకులు చేత యువజనల చేత ర్యాలీ తీయబడుతుందన్నారు, ఈ ర్యాలీ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ కారకమంది గుజ్జు నుంచి ఎలా అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయడానికి గతంలో నెలకొల్పిన రాష్ట్ర యువజన సంఘాల నాయకులను, జిల్లా యువజన సంఘాల నాయకులను, తాలూకా యువజన సంఘాల నాయకులను మండల యువజన సంఘాల నాయకులను సంప్రదించి సమిష్టిగా నిర్వహిస్తూ సంగారెడ్డిలో నిర్వహించే ఈ మహత్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మరోసారి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల కృష్ణ యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు పిలుపునియ్యడం జరిగింది.ముఖ్య గమనిక: అవార్డు పురస్కారాన్ని అందుకోవడానికి అర్హత కలిగిన వ్యక్తులు గతంలో అందుకున్న అవార్డ్స్ పురస్కారాలు, సేవా కార్యక్రమాలు, ఫొటోస్ కింది నెంబర్ వాట్సప్ ద్వారా గాని ప్రత్యక్షంగా గాని పంపించి సంప్రదించగలరు: డా.కూన వేణుగోపాలకృష్ణ ఫోన్ నెంబర్:9550032612, బ్రహ్మానందరెడ్డి ఫోన్ నెంబర్: మంద భాస్కర్ రెడ్డి ఫోన్ నెంబర్: 9985641813,గుణాల పోచన్న ఫోన్ నెంబర్: వి.ఎం. ఎల్లయ్య: 9985356963,దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్, ఫోన్ నెంబర్:9347472469, చిన్నంశెట్టి ఉదయ్ కుమార్, ఫోన్ నెంబర్:9951005577, ఆది రామకృష్ణ ఫోన్ నెంబర్:9948924924, సంప్రదించగలరు అని తెలియడం జరిగింది.

# యూటర్న్ వల్ల అనేక మార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి బుడిగే శ్రీకాంత్

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 7

జమ్మికుంట పట్టణంలో యూటర్న్ వల్ల అనేక మార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్య గురించి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏ ఇ ఇ సాయి కృషి కి వినతి పత్రం ఇచ్చి నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సమస్య తీవ్రతను అధికారుల వివరించడం జరిగింది.జమ్మికుంట నుండి హుజురాబాద్ రోడ్డుకు వెళ్లే దారిలో డివైడర్ కు సంబంధించి దగ్గర దగ్గరలో యూటర్న్ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా ఫంక్షన్ హాల్స్, మిల్లులు, బార్, హొటల్స్ లాంటివి రోడ్డును అనుకొని ఉన్నందున నిత్యం ఆ చోట రద్దిగా ఉంటుంది. అక్కడ డివైడర్ తొలగించి ఉండడం వల్ల ఎవరికి వీలుగా వాళ్ళు వాహనాలతో రోడ్డు క్రాస్ చేయడం జరుగుతుంది. రోడ్డు ప్రమాద సంఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాల వల్ల కాలినడకన వెళ్లే వారికి కూడా భద్రత లేదు అని





అధికారులకు తెలుపగా వెంటనే స్పందించిన అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యల తీవ్రతను పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి సమస్యపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి ఫోన్ కాల్ ద్వారా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి దానికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. అధికారులు ఈ సమస్య పట్ల వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కార్యదర్శి ఏబుషి అజయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజకొమురయ్య,పచ్చిమట్ల భాను, జావిద్, విజయ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

# చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- హుజూరాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్




కబురు న్యూస్,హుజురాబాద్ జనవరి 7

గాలిపటాల విక్రయదారులు చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్, హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పలు కిరాణాల్లో తనిఖీ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో చాలామంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతో ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో మరియు పరిసర ప్రాంతాలలో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యునస్ అహ్మద్ అలీ, తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలి

- రహదారి భద్రత సమిష్టి బాధ్యత ....
- రోడ్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .

కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.

**రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్**



రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ భద్రత కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని... అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి.. ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు జిల్లా ఆరంభం అయ్యే దగ్గరి నుండి... ముగింపు ప్రాంతం వరకు...పోలీస్, నేషనల్ హై వే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను గత సమావేశాలు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని.. ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచిక లు, మలుపు ల వద్ద స్పీడ్ లిమిట్ సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు జిల్లా మీదుగా వెళ్తున్న నేషనల్ హై వే ప్రధాన రహదారి మీద ఎక్కువ గా ప్రమాదాలు జరుగుతున్నాయని.. దీని పైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు రోడ్ ప్రమాదాల పట్ల కాలేజ్ యాజమాన్యం యువత కి అవగాహన కల్పించాలన్నారు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి,, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయ 7 రోజుల హుండీ ఆదాయం

కబురు న్యూస్, వేములవాడ జనవరి 7

రూ.1కోటి,28లక్షల,78 వేల,106 రూపాయలు.(1,28,77,106, రూపాయలు)
బంగారం: 305 గ్రాముల
వెండి: 8 కిలోల 200 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి , ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ , ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హొమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.





ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శివ రామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...

- చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం...
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి..



కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 7

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేశవపట్నం శివారులోని ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ కు ఉన్న ఎస్కేప్ ను ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేసి అర్హులైన ప్రతి రైతులకు అందజేయడం జరుగుతుందని, కేశవపట్నం ఎస్కేప్ దిగువ రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో, రైతులకు సాగునీటి ఎద్దడిని నివారించేందుకు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేక చర్చలు జరిపి కేశవపట్నం ఎస్కేప్ ఎత్తేందుకు సూచించినట్లు పేర్కొన్నారు. ఎస్కేప్ ద్వారా దిగువ ప్రాంతాలైన కేశవపట్నం ,మక్త, ముత్తారం ,కన్నాపూర్, అర్కండ్ల గద్దపాక, కాచాపూర్, కల్వల, తో పాటు వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు సాగునీరు అందుతాయని వెల్లడించారు. రైతు ఆర్థిక ఎదుగుదలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమాలను ప్రవేశపెట్టిందని వెల్లడించారు. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ నీటి విడుదల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు అండగా నిలిచినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు దిగువ ప్రాంతాలకు చెందిన ప్రజలు రైతులు ఎమ్మెల్యే సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వల మాజీ సర్పంచ్ దాసారపు భద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గండికోట రవి, కాంగ్రెస్ నాయకులు జహంగీర్, గొట్టే మధు, భూమ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 7




కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంస్థకు గురుకుల పాఠశాల ప్రభుత్వ కళాశాల లో గంజాయి క్రగ్స్ మాదగద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సదస్సులో గంజాయి మరియు డ్రగ్స్ మాదకద్రవ్యాలు అలవాటు పడకుండా యువతకు అవగాహన నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం సౌమ్య హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య . కాని స్టేబుల్స్ యం.డి ఫయిూజ్ ద్దీన్. వై . మహేశ్..ఏ . మౌనిక కాలేజీ ప్రిన్సిపాల్ . చీహెచ్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# ఈ పండక్కి రెండు సిక్సర్లు కొట్టనున్నాం : దిల్‌రాజు



కబురు సినిమా జనవరి 7:
గత తప్పులన్నీ సరిదిద్దుకుని మళ్లీ ఓ భారీ విజయంతో కంబ్యాక్ ఇవ్వాల్సిన పరిస్థితిలో 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని చేశానని..దీనితో తప్పకుండా తన సంస్థకు పూర్వవైభవం వస్తుందని ప్రముఖ నిర్మాత, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. ఈ సంక్రాంతికి తన సంస్థ నుంచి వస్తున్న మరో సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'పైనా పూర్తి నమ్మకంతో ఉన్నట్లు చెప్పారు. ఈ రెండు పండగ చిత్రాలతో రెండు సిక్సర్లు కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దిల్‌రాజు నిర్మించిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ఈ నెల 10న విడుదల కానుండగా.. వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఈనెల 14న తెరపైకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాత దిల్‌రాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొవిడ్ తర్వాత నుంచి గత మూడేళ్ల కాలంలో తాను కెరీర్ పరంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్‌ను.. ఆయన రాజకీయ ప్రయాణాన్ని స్ఫూర్తిగా తీసుకుని బలంగా నిలబడే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. 'గేమ్ ఛేంజర్' ఓ ప్రత్యేకమైన చిత్రమని.. ఇది 2021 ఆగస్టులో చిత్రీకరణ ప్రారంభించుకోగా కొవిడ్ వల్ల చాలా సవాళ్లు ఎదుర్కొన్నామన్నారు. "నాలుగేళ్ల క్రితం శంకర్ నాకీ కథ చెప్పారు. ఇందులోని చాలా సన్నివేశాలు ఇటీవల దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పలు రాజకీయ సంఘటనల్ని ప్రతిబింబిస్తాయి. అవి తమకు చెందినవని ఎవరైనా ఆపాదించుకుంటే మేము ఏమీ చేయలేము. ఈ కథ, పాత్రలు, సన్నివేశాలు ఎవరినీ ఉద్దేశించినవి కావని మేము సినిమా ముందు డిస్క్లైమర్ వేస్తున్నాం. సినీప్రియులకు ఈ 'గేమ్ ఛేంజర్'తో ఓ మంచి విజువల్ ట్రీట్ ఇవ్వనున్నాం" అని దిల్‌రాజు వివరించారు. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నట్లు చెప్పిన ఆయన.. దాని పూర్తి క్రెడిట్ దర్శకుడు అనిల్ రావిపూడికే చెందుతుందన్నారు. సినిమా టికెట్ ధరల పెంపు అంశంపై త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చర్చించనున్నట్లు టీఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు తెలిపారు. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం ప్రభుత్వానిదేనని.. వారి నుంచి ఎలాంటి సమాధానం వచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ తమతో చెప్పారని.. అయితే ఇటీవల జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇక సంక్రాంతి సినిమాలకు సంబంధించి టికెట్ ధరలు, బెనిఫిట్ షోలకు వెసులుబాటు కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన 'గేమ్ ఛేంజర్' వేడుకను వీక్షించి.. ఇళ్లకు తిరిగి వెళ్తూ ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. వారి కుటుంబాలకు హీరో రామ్‌చరణ్ అండగా నిలిచారు. ఆయా కుటుంబాలకు చెరొక రూ.5లక్షలు చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. అభిమానుల మృతి తననెంతో బాధించిందని.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నిర్మాత దిల్‌రాజు కూడా మృతుల కుటుంబాలకు చెరొక రూ.5లక్షలు సాయం అందివ్వనున్నట్లు ప్రకటించారు.



## ఖుషీకపూర్‌ను చూస్తుంటే శ్రీదేవిని చూసినట్లే ఉంది: ఆమిర్ ఖాన్

దివంగత నటి శ్రీదేవి కుమార్తెలు ఇండస్ట్రీలో బిజీ అవుతున్నారు. ఇప్పటికే పెద్ద కుమార్తె జాన్వీకపూర్ బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. తాజాగా ఖుషీ కపూర్ కూడా వరుస ఛాన్సలతో బిజీ అవుతున్నారు. గతేడాది 'ది ఆర్చీస్'తో అలరించిన ఖుషీ మరికొన్ని రోజుల్లో 'లవ్యప్ప'తో పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ఆమిర్‌ఖాన్ తనయుడు జువైద్ ఖాన్ హీరోగా నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది. షూటింగ్ పూర్తయిన ఈ సినిమాను చూసినట్లు ఆమిర్ తెలిపారు."నేను 'లవ్యప్ప' రఫ్ కట్ చూశాను. చాలా నచ్చింది. వినోదంతో పాటు సందేశాత్మక చిత్రంగా ఇది రూపొందింది. ఈ రోజుల్లో సెల్‌ఫోన్ కారణంగా మన జీవితాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయనేది ఇందులో చూపించారు. నటీనటులు వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. ముఖ్యంగా ఖుషీ అద్భుతంగా నటించింది. ఆమెను చూస్తున్నంతసేపు నాకు శ్రీదేవి గుర్తొచ్చింది. శ్రీదేవి తెరపై ఎంత ఉత్సాహంగా కనిపించేదో తెలిసిందే. అదే ఎనర్జీ ఖుషీలో కనిపించింది" అని చెప్పారు.తమిళంలో విజయం సాధించిన 'లవ్‌టుడే'కు రీమేక్‌గా ఇది తెరకెక్కినట్లు సమాచారం. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్టైంది. దీంతో ఈ చిత్రాన్ని హిందీలో తెరకెక్కించనున్నట్లు వార్తలు వచ్చాయి. 'లవ్యప్ప' చిత్రానికి ఆమిర్ నిర్మాతగానూ వ్యవహరించారు. 'ది ఆర్చీస్'లో తన నటనతో ఖుషీ అందరినీ ఆకర్షించారు. ఇప్పుడు మరోసారి బిగ్ స్క్రీన్‌పై కనిపించనున్నారు.


## థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్

కబురు సినిమా జనవరి 7:
తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## నయనతారకు నోటీసులు.. క్లారిటీ ఇచ్చిన నిర్మాణ సంస్థ

కబురు సినిమా జనవరి 7:
కథానాయిక నయనతారకు తాము ఎలాంటి నోటీసులు పంపలేదని 'చంద్రముఖి' సినిమా నిర్మాతలు స్పష్టంచేశారు. తాము రూ.5 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు వస్తోన్న వార్తల్లో నిజం లేదన్నారు. అగ్ర కథానాయిక నయనతార జీవితంపై 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విడుదలైన విషయం తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది అందుబాటులోకి వచ్చింది. ఇది రిలీజైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఇందులో 'చంద్రముఖి'లోని కొన్ని సన్నివేశాలు ఉపయోగించడంపై నిర్మాతలు అభ్యంతరం వ్యక్తంచేసినట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై ఆ సినిమా నిర్మాతలు స్పందించారు.నయనతార తన డాక్యుమెంటరీ కోసం ముందే నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకున్నట్లు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆ సర్టిఫికెట్‌ను షేర్ చేశారు. "నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' తెరకెక్కించే ముందే 'రౌడీ పిక్చర్స్' సంస్థ మా వద్ద నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకుంది. డాక్యుమెంటరీలో 'చంద్రముఖి'లోని సన్నివేశాలను ఉపయోగించడంపై మేము ఎలాంటి నోటీసులు పంపలేదు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని 'చంద్రముఖి' నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ పేర్కొంది. అలాగే రూ.5 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు వస్తోన్న వార్తలను ఆ సంస్థ తోసిపుచ్చింది. ఇక 'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్'లో తన పర్మిషన్ తీసుకోకుండా 'నానుమ్ రౌడీ దాన్' ఫుటేజ్‌ను ఉపయోగించారని ఆరోపిస్తూ చిత్ర నిర్మాత, నటుడు ధనుష్ నయనతారకు లీగల్ నోటీసులు పంపించిన విషయం తెలిసిందే. మూడు సెకన్ల క్లిప్‌నకు రూ.10 కోట్లు ధనుష్ డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే నయనతార, ధనుష్ క్యారెక్టర్‌ను తప్పుబట్టారు. తనపై ఆయన ద్వేషం కనబరుస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. లీగల్ నోటీసులు పంపించినప్పటికీ డాక్యుమెంటరీలో ఆ సన్నివేశాలు ఉపయోగించడంపై ధనుష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవివాదంలో భాగంగా ఆయన మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జనవరి 8వ తేదీ లోపు ఈ వ్యవహారంపై సమాధానం ఇవ్వాలని నయన్ దంపతులతో పాటు నెట్‌ఫ్లిక్స్ బృందాన్ని కోర్టు ఆదేశించింది. ఈమేరకు వారికి నోటీసులు జారీ చేసింది.



## వసూళ్లలో పుష్ప2 జోరు

కబురు సినిమా జనవరి 7:
బాక్సాఫీస్ దగ్గర 'పుష్ప2' జోరు కొనసాగుతోంది. వసూళ్లలో సరికొత్త రికార్డుల్ని సృష్టిస్తోంది. విడుదలైన 32 రోజుల్లోనే ఈ చిత్రం రూ.1831 కోట్ల వసూళ్లు సాధించినట్టు సినీ వర్గాలు తెలిపాయి. భారతీయ సినీ చరిత్రలో ఇదో రికార్డు అని స్పష్టం చేశాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. రష్మిక కథానాయిక. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. డిసెంబరు 5న ఈ చిత్రం విడుదలైంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com